





# నవభూమి
## తెలంగాణ అనుబంధం

08 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in





## వరద నష్టం పనులకు రూ.11,713.49 కోట్లు

# విడుదల చేయండి

- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి
- ఎల్‌డబ్ల్యూఈలో ఆ మూడు జిల్లాలను తిరిగి చేర్చండి
- ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచండి
- కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**హైదరాబాద్, అక్టోబర్ 7, నవభూమి ప్రతినిధి-** తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30వ తేదీన నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. ఆ నిధులు పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఎంతమాత్రం సరిపోవని ముఖ్యమంత్రి తెలిపారు. వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని కోరారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఎస్‌డీఆర్‌ఎఫ్ మొదటి, రెండో విడతల కింద తెలంగాణకు రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసిందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను గతంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ పనులకు సంబంధించిన నిధులు ఉపయోగానికి ముడిపెట్టవద్దని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎస్‌డీఆర్‌ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**ఆ మూడు జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో కొనసాగించాలి**

వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డబ్ల్యూఈ) జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో తిరిగి చేర్చాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎల్ డబ్ల్యూఈ ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లతో తెలంగాణకు సరిహద్దు ఉండటంతో రాష్ట్ర భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్గత భద్రతను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామాల్లో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలన్నారు.

## రైతాంగ వ్యతిరేక చర్యలు

# మానుకోవాలి

### సీఎం రేవంత్‌కు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్, అక్టోబర్ 7, నవభూమి ప్రతినిధి-** అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించడంతో పాటు మద్దతు ధరతో పాటే రైతుల అకౌంట్లలో బోనస్ వేయాలని లేఖలో కోరిన పెద్ది సుదర్శన్ రెడ్డి

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి..

**విషయం :** రైతు పండించిన ధాన్యానికి బోనస్ చెల్లింపుల గురించి



రైతుపండించిన ధాన్యానికి బోనస్ గురించి గత ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతీ పంటకు బోనస్ ఇస్తామని ప్రకటించారు.అందులో ప్రధానమైనది వరి పంట.ధాన్యానికి క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ ఇస్తామని చెప్పారు.ఆనాడు ఉన్న 2183 రూపాయల మద్దతు దరను మ్యానిఫేస్టోలో 500/- రూపాయలను కలుపుతూ విడుదల చేసారు.సదరు దర దొడ్డు రకాలకు ఉన్నది.అయితే సన్న రకానికే మద్దతు దర ఇస్తాం దొడ్డు రకం ధాన్యానికి ఇవ్వమంటూ మోసపూరిత ప్రకటన చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రంలో నేడు వరి సాగైన విస్తీర్ణం సుమారు 60,39,000 వేల ఎకరాలు.దిగుబడి అంచనా ఈ ఖరీఫ్ కు1,46,28,000 మెట్రిక్ టన్నులు ఇందులో సన్న రకాల సాగు విస్థిర్ణం 36,80,000 ఎకరాలు.. సన్నదాన్యం దిగుబడి అంచనా 88,09,000 మెట్రిక్ టన్నులు,దొడ్డు రకాల సాగు విస్థీర్ణం 23,59,000 ఎకరాలుంటే, దొడ్డు ధాన్యం దిగుబడి అంచనా 58,18,000 మెట్రిక్ టన్నులుగా ఉందని ప్రభుత్వం ఇటివల అంచనా వేసినట్టు ప్రకటన చేసింది.మొత్తం అన్ని రకాల ధాన్యాలకు 500 బోనస్ ఇవ్వాలనే బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది.ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. రైతు వ్యతిరేక,రైతులను ఆగం చేసి నిర్ణయాలు కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తే వారి నాశనం వారే కొనితెచ్చుకున్న వారవుతారు..

ఈ ఖరీఫ్ కు అంచనా వేసిన 1,46,28000 మెట్రిక్ టన్నుల దాన్యానికి బోనస్ 500 రూపాయలు అంటే సుమారు 7314 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. సన్న రకాలకు సంబందించి 88,09,000 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారో అందుకు సంబందించి కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు దర 2320 రూపాయలుగా ఉంది.హామీ ఇచ్చిన 500 బోనస్ కలుపుకుని 2820/- రూపాయలు అవుతుంది..అంటే సన్నరకం దాన్యానికి సుమారు 4404 కోట్ల రూపాయల బోనస్,దొడ్డు రకం వడ్లకు 2909 కోట్ల రూపాయలు బోనస్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.. ఈ మొత్తం దాన్యంలో కోతలు పెడుతూ ప్రభుత్వం క 47 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కొనుగోలు చేస్తుంది..ఈ ధాన్యానికి 2350 కోట్లు వెచ్చిస్తుంది..అంటే మొత్తం ధాన్యం కు ఇచ్చే బోనస్ 7314 కోట్లు ఉంటే ప్రభుత్వం రైతును మోసం చేస్తూ కేవలం 2350కోట్లు మాత్రమే బోనస్ చెల్లించే విదంగా కొర్రీలు,కోతలు పెడుతుంది..ఈ చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుకోలు కేంద్రాల వద్ద అమ్మితేనే బోనస్ ఇస్తామనటం సరైనది కాదు.. క్రాఫ్ బుకింగ్ పోర్టల్ లో వ్యవసాయ శాఖ వద్ద రైతు వివరాలు,పంట విస్థీర్ణం వివరాలు నమోదై ఉన్నాయి.దాని ఆదారంగా దిగుబడిని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.అంచనా వేసిన మొత్తం ధాన్యానికి క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.. సన్నరకం బోనస్ తో కలిపి 2820 రూపాయలకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుంది.ప్రైవేటు వ్యాపారులు,మిల్లర్లు,ఇతర ట్రేడర్లు ఇప్పటికే పచ్చి వడ్లను తేమశాతం పరిగణలోకి తీసుకోకుండా 2600/- రూపాయల నుండి 3000/- రూపాయలు వరకు మార్కెట్ లో అమ్ముడవుతుంది..అలా జరిగినప్పుడు రైతులు తమ పంటకు ఎక్కువ దర వచ్చే చోటనే అమ్ముకుంటారు..కాంగ్రేస్ ప్రభుత్వం బోనస్ తో కలుపుకున్నా 2820 రూపాయలు మాత్రమే అవుతున్నప్పుడు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మితే రైతుకు 200 రూపాయల నష్టం జరుగుతుంది..రైతులు ప్రభుత్వ కేంద్రాల్లో పంటను అమ్మలేదనే సాకుతో బోనస్ ను ఎగ్గొట్టే ప్రయత్నం కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తుంది..ప్రదానంగా రైతు ఎక్కడ తన ధాన్యాన్ని అమ్మినా బోనస్ ను చెల్లించాల్సిందేనని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.. ఉదాహరణకు ఒక రైతు తన ఎకరం సాగు చేసి 30 క్వింటాల్ల పంట వచ్చింది అనుకున్నప్పుడు సదరు రైతు పండించిన పంట వ్యవసాయ శాఖ క్రాఫ్ బుకింగ్ పోర్టల్ లో నమోదు అయి ఉంటుంది కాబట్టి,సదరు రైతు ధాన్యాన్ని ఎక్కడ అమ్ముకున్నా అతని 30 క్వింటాళ్ళకు సంబందించిన 15వేల రూపాయలను సదరు రైతు ఖాతాలో జమ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది.

## చొప్పదండిలో 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**చొప్పదండి, అక్టోబర్ 7(నవభూమి):** చొప్పదండికి చెందిన ఎలిగేటి నాగరాజు, పబ్బ శ్రీనివాస్, బొల్లం జగదీష్ అక్రమంగా నిల్వ ఉంచిన 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పి డీఎస్ బియ్యాన్ని లబ్దిదారులనుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి అక్రమంగా ఎక్కువ ధరకు విక్రయించుటకు నిల్వ ఉంచారని పోలీసులు పేర్కొన్నారు. బియ్యాన్ని మంచిర్యాలకు తరలించడానికి బొలెరో పికప్ వాహనంలో లోడ్ చేసారు. సమాచారాన్ని అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి వారి దగ్గర నుంచి 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వాహనంతో సహా స్వాధీనం చేసుకున్నారు. వాహన డ్రైవర్ దాసరి నవీన్ పై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆశాదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి,అక్టోబర్ 7, (నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి) :-** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత గ్రామపంచాయతీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆషా దీఫ్ రెడ్డి 30వ పుట్టినరోజు కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం వారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కార్యకర్తలకు వెన్నంటే ఉంటూ వారి మనోధైర్యాన్ని పెంచుతూ అందరిలో జోష్ నింపుతున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆశాదీప్ రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించి భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు అలంకరించాలని కోరారు. మండలంలోని ఆయా గ్రామ%శీ% లో కాంగ్రెస్ పార్టీ నాయకులుపార్టీ కార్యకర్తలు ఘనంగా ఆశాదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## జోగినిలచే భవాని బోనం ఊరేగింపు

**చొప్పదండి, అక్టోబర్ 7(నవభూమి):** చొప్పదండి అయ్యప్ప దేవాలయం నుండి జోగినిలచే భవాని బోనం ఊరేగింపును సోమవారం మున్సిపల్ చైర్మన్ నీరజ ,ఎస్సై అనూష ప్రారంభించారు. సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమైన ఊరేగింపు పోలీస్ స్టేషన్, వివేకానంద విగ్రహం మీదుగా తిరిగి అయ్యప్ప ఆలయానికి చేరుకుంది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, దుర్గ దీక్ష స్వాములు పాల్గొన్నారు.



## మండల పరిషత్ కార్యాలయంలో
# మిషన్ భగీరథ మంచి నీటి సహాయకులకు శిక్షణ

■ నిర్వహించిన మిషన్ భగీరథ అధికారులు





**వీపనగండ్ల అక్టోబర్ 8 నవభూమి–** ఉమ్మడి మండలావీపనగండ్ల చిన్నంబావి మండలాల మిషన్ భగీరథ మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన మిషన్ భగీరథ అధికారులు, వీపనగండ్ల మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో వీపనగండ్ల చిన్నంబావి మండలాల మిషన్ భగీరథ మంచినీటి సహాయకు మిషన్ భగీరథ సంబంధిత అధికారులు శిక్షణ నిర్వహించి పలు అంశాలు సూచనలు ఇచ్చారు. మిషన్ భగీరథ ఎస్ ఈ, వెంకటరమణ,ఏఈ మెగా రెడ్డి మాట్లాడుతూ,,, మోటార్లు రిపేరు, పైప్ లైన్ లీకేజీ, చేతిపంపు రిపేరు, సంబంధిత ఆయా గ్రామాల మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మంచినీటి ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ క్రమ తప్పకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్ ఈ వెంకటరమణ సలహా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, చిన్నంబావి ఎంపీడీవో, డి ఈ, అమిత్ రెడ్డి, ఏ ఈలు , ఉదయ్ కుమార్, రవితేజ రెడ్డి, ఆయా గ్రామాల మిషన్ భగీరథ మంచినీటి సహాయకులు, తదితరులు శిక్షణలో పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో చేప పిల్లల పంపిణీ ప్రారంభం

■ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

■ పాలెం, సింగోటం, రిజర్వాయర్లో ప్రారంభం





**నాగర్ కర్నూల్,అక్టోబర్ 7,(నవభూమి న్యూస్ ప్రతినిధి):-** నాగర్ కర్నూల్ డి ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు మాట్లాడుతూ,జిల్లాలో 1448 చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు ఉన్నాయి.ఇందులో నోటిఫైడ్ చెరువులలో 80-100 సైజు చాప పిల్లలు వదులుతారు 35-40 సైజు చేప పిల్లలు కుంటలలో చిన్న చిన్న చెరువులలో వదులుతారు సొసైటీ సభ్యులు అందరూ చేప పిల్లలు యాక్టివ్ గా ఉన్నాయా లేదా,పుండ్లు జబ్బులు గాని ఉంటే,ఒకటికి రెండుసార్లు సరి చూసుకొని క్వాలిటీ క్వాంటిటీ కరెక్ట్ గా ఉందో లేదో చెక్ చేసుకొని వదులుకోవాలి,మీకు ఏమైనా అనుమానం వస్తే నిర్మొహమాటంగా తిరస్కరించండి,మళ్లీ కొత్త చేప పిల్లలు తెప్పించే బాధ్యత డి ఫ్ సి స్ కమిటీ బాధ్యత తీసుకుంటుంది.చెరువులలో చేపలు వదిలిన తర్వాత కొంగలు గ్రద్దలు నీరు పిల్లలు చేపల తినకుండా విత్తన చేపను కావాలి,కాస్త జాగ్రత్తగా కాపాడుకోవాలి అని సూచించారు,ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ వి రజిని, డి పీ ఓ, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ,మాజీ సర్పంచ్ కృష్ణయ్య,వెంకటస్వామి,వెంకట స్వామి,సొసైటీ ఉపాధ్యక్షులు రాముడు ఆంజనేయులు ఎల్లయ్య, సత్యం, జంపయ్య, మల్లయ్య, సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ దశ దిశ చాటే సంస్కృతి

■ మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ బతుకమ్మ దశ దిశ చాటే సంస్కృతి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అభివర్ణించారు. సోమవారం ఈ మేరకు షాద్నగర్ లో ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాలు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అతి పెద్ద పూల పండుగ బతుకమ్మ అని, ఆడపడుచులకు ఎంతో ఇష్టమైనటువంటి బొడ్డెమ్మ ఆటపాటలతో అలరిస్తారని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఊరువాడ పల్లె ప్రాంతాలలో బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా మహిళా మణులందరికీ ఆమె బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**పావన్నపేట-నవభూమి:** మనస్తాపంతో పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాకలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన బూసనెల్లి విఠల్(66)గత రెండేళ్ల నుండి మద్యానికి బానిసగా మారి మద్యం మత్తులో కుటుంబీకులతో గొడవ పడుతున్నాడు. ఆదివారం రాత్రి సమయంలో మద్యం త్రాగి వచ్చాడు.మద్యం మత్తులో మళ్ళీ గొడవ పడుతుండగా కుటుంబీకులు వద్దని నచ్చజెప్పారు.దీంతో మనస్తాపానికి గురైన విఠల్ అర్ధరాత్రి సమయంలో పురుగు మందు తాగి అవస్థ పడుతుండగా కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు.కొడుకు శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి నవభూమి(ప్రతినిధి):-** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో సోమవారం రోజు గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎముక శ్రీహరి నాయనమ్మ ఎముక బాలమ్మ అనారోగ్యంతో మరణించింది.మృతి చెందిన విషయంతెలుసుకున్నమాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబాన్ని పరమార్శించి,మృతురాలి కుమారులు దశరథం, భగవంతు లకు 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.మృతురాలి కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్, మాజీ వార్డు మెంబర్లు బాల్ జంగయ్య,సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య,నాయకులు డొక్కా జంగయ్య,ఎముక రాము,కుమ్మరి శ్రీరాములు,చిక్కొండ శ్రీశైలం,తాడెం ఆంజనేయులు,తోటపల్లి నరసింహ,మదన శ్రీను,రాచకొండ నరసింహ,కంటే చెన్నయ్య,గుమ్మకొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా సుహాసిని రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్



**కౌడిపల్లి (నవభూమి):-** మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన సుహాసిని రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన శాలువాతో సన్మానం చేసిన కౌడిపల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు ఈ కార్యక్రమంలో కిషోర్ గౌడ్, చిరంజీవి,కృష్ణ,రాజు,సునీల్ యాదవ్, అశోక్,జాకీ తదిరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో 10 కోట్ల 7,లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- మండలానికి జూనియర్ కాలేజీ,30 పడకల హాస్పటల్ ఏర్పాటుకు కృషి
- కడ్తాల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ప్రారంభించిన మంత్రి,ఎమ్మెల్యే,కలెక్టర్
- హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి








**కల్వకుర్తి ప్రతినిధి-నవభూమి న్యూస్ :-** కడ్తాల్ మండలంలో ఎక్కువ శాతం విద్యార్థులు,పౌరులు ఉండటం వల్ల మండలానికి జూనియర్ కాలేజీ,30 పడకల హాస్పటల్ ఏర్పాటుకు మంత్రికి దృష్టికి తీసుకెళ్లామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మండల ప్రజలకు,యువకులు తెలిపారు.సోమవారం కల్వకుర్తి నియోజకవర్గం,కడ్తాల్ మండలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయమును రాష్ట్ర గృహ నిర్మాణ,రెవెన్యూ,సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకలతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,,, నూతనంగా ఏర్పాటు చేసుకున్న కార్యాలయం ప్రారంభించుకోవడం శుభ దినంగా, సంతోషంగా భావిస్తున్నాను అని అన్నారు.నూతనంగా 20 గుంటల భూమిలో 1 కోటి 24 లక్షల రూపాయలతో నిర్మించుకున్న భవనం అద్భుతంగా తీర్చిదిద్దినందుకు, ప్రత్యేకంగా కార్యాలయాన్ని నిర్మించుకోవడం కోసం భూమిని దానం చేసిన సులేమాన్ (జానీ బాయ్)ను శాలువతో సత్కరించి సంతోషం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు.కొత్తగా పెళ్లి చేసుకోని అత్తవారింటికి వెళ్లిన ఆడపడుచుల కుటుంబాలకు 1,00,016 వేల రూపాయలతో పోలే వెంకమ్మ,మేకల మంగమ్మ,బక్కార పద్మ,మొక్తాల యాదమ్మ,దాదువుల మల్లమ్మలకు చెక్కులు అందచేశారు.ఇందులో తలకొండపల్లి 31 చెక్కులు,ఆమన్ గల్ 20, కడ్తాల్ 26 చెక్కలను పంపిణి చేశారు.అదే తరుణంలో గౌడన్నలకు రక్షణ కవచంగా ఉన్న కాటమయ్య రక్షణ కవచాన్ని ( లైఫ్ సేవ్ కిట్) ను ఆయిల్ బాల్ రాజ్, గాటి శ్రీను,జిలా యాదయ్య,గుండీ కాటమయ్య,కట్ల బాలవర్ధన్,జామ్మ జంగయ్య,వలభదాసి జంగయ్యలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి మండలంలో ఏర్పాటు చేసిన తహసీల్దార్ కార్యాలయంకు పూర్తి గా సహకరించిన కలెక్టర్,ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ఎక్కువ శాతం విద్యార్థులు,పౌరులు ఉండటం వల్ల మండలానికి జూనియర్ కాలేజీ, 30 పడకల హాస్పటల్ ను, మండలానికి అవసరమైనవి సమకూర్చడానికి మంత్రికి విన్నపించుకుంటున్నామని తెలిపారు.అనంతరం కలెక్టర్ శశాంక మాట్లాడుతూ,,,మండలంలో 3200 ధరణి పెండింగులో ఉండగా, నేడు 500 పెండింగులో ఉందని, 2700 ధరణి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు.మండలంలో ఎక్కువ తెగ ట్రైబల్ వారు ఉండటం వారికి కావల్సిన కనీస అవసరాలను ప్రత్యేకంగా శ్రద్ద చూపి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.మండలంలోని ప్రజలు మండల కార్యాలయం ఏర్పాటు చేసుకోవడానికి సహకరించిన వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ శశాంకలతో కలిసి మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఆర్డీఓ అనంత రెడ్డి, ఎమ్మార్వో, తదితర సంబంధిత నాయకులు పాల్గొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు: రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 10 కోట్ల 7,లక్షలతో కల్వకుర్తిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కల్వకుర్తి పట్టణంలో 10 కోట్ల ఏడు లక్షలతో కల్వకుర్తిలో అభివృద్ధి పనులకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్,లుశంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కాశిరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకరించి నిధులు విడుదల చేయడం సంతోషదాయకమని అన్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ కల్వకుర్తికి ఆర్డిఓ ఆఫీస్ అడగగా దానికి మంత్రి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఆర్డిఓ ఆఫీస్ కల్వకుర్తి మండలానికి మంజూరు చేసి ప్రారంభోత్సవానికి తాను కచ్చితంగా హాజరవుతానని తెలిపారు. అనంతరం కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పలు కాలనీలలో సిసి రోడ్లకు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. చట్టాన్ని కూడా అతి కొద్దిరోజుల్లో తీసుకురాబోతున్న0 ఏదైతే కుటుంబ స్మార్ట్ కార్డు ఉందో ఆల్రెడీ పైలెట్ ప్రాజెక్టుగా ప్రతి నియోజకవర్గాల్లో రెండు చోట్ల రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్లేసుల్లో ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టులు చేశారు.నేటికీ పూర్తయింది దసరా లోపే మిగిలిన అన్ని గ్రామాలలో ఒక అద్భుతంగా ప్రతి ఒక్క అర్హులైన వాళ్ళనేది కాకుండా పైలట్ ప్రాజెక్టు ఎలా అయితే సేకరించామో కుటుంబ స్మార్ట్ కార్డుని ఇచ్చి,ఈ ఫోటో కుటుంబ స్మార్ట్ కార్డు లోని నీ రేషన్ కార్డు కానీ,రేపు మీకు ఇద్ద%శీ% అన్నా కానీ మీ సంక్షేమ కార్యక్రమాలన్నీ మీ హెల్త్ కార్డుతో సహా ఈ స్మార్ట్ కార్డు ద్వారానే మీకు అందించబోతుంది.మన ఇందిరమ్మ రాజ్యంలో అనేకమంది అనేక రకాలుగా అవాక్కులు చవాక్కులు పేలుతుంటారు. వాటన్నిటికీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదు.ఈ ప్రభుత్వం ప్రజలకి మంచి చేయాలి అనే చిత్తశుద్ధితో చేయాలని ఆలోచించే ప్రభుత్వం,తప్పకుండా ఆ దిశలో పయనిస్తుంది,రాబోయే రోజుల్లో ఇచ్చిన ప్రతి మాటని తూచా తప్పకుండా నెరవేరుస్తుంది. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు కూడా ఈ నెలాఖరులోపే అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు. వారికి మొదటి వ్యక్తిగా ప్రతి నియోజకవర్గానికి నాలుగు వేలు తగ్గకుండా మన కల్వకుర్తి నియోజకవర్గం లో ఎలా అయితే ఇచ్చారో ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబోతున్నాం. అంతేకాదు నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. ఇప్పటివరకు సుమారు 61,000 ఉద్యోగాలు నిరుద్యోగ తమ్ముళ్లకి ఇవ్వటం జరిగింది. ఇంకా పెద్ద ఎత్తున ఎప్పటికి నోటిఫికేషన్లు వేస్తాం. వివిధ స్థాయిలో అవి కూడా నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు ఇస్తామన్న మాట ఈ ప్రభుత్వం నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. ఒకటే ఆర్థికంగా ఈ రాష్ట్రము అప్పుల్లో ఉన్న అనేక ఒడిదుడుకులు ఉన్నా ఎన్ని కష్టాలు వచ్చినా పేదవాడి ప్రభుత్వమిది పేదవాడు బాగోగుల కోసం పనిచేసే ప్రభుత్వమే భవిష్యత్తులో మీకు అండదండలుగా ఉండే ప్రభుత్వమని తెలిపారు,చెప్పిన ప్రతి మాటని చెప్పని అనేక అంశాలని మంచి చేసే కార్యక్రమాలని ఈ ప్రభుత్వం ప్రజలకు శాశ్వతం తెలుపుతూ ఉంటుంది అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎస్పి, డి. ఎస్. పి, నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బచ్చు రామకృష్ణ భూపతి రెడ్డి మున్సిపల్ చైర్మన్ సత్యం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, సీఐ నాగార్జున, ఎస్సై మాధవ రెడ్డి, పోలీస్ సిబ్బంది, అధికారులు, పాల్గొన్నారు

# నూతన బైక్ షోరూం ప్రారంభించిన బృంగి ఆనంద్ కుమార్





**కల్వకుర్తి,అక్టోబర్ 7,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన హరున్ బజాజ్ షోరూంను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.మాజీ సర్పంచ్ బృంది ఆనంద్ కుమార్ మాట్లాడుతూ బైక్ షోరూం కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా తక్షణమే వారి కావాల్సిన సేవలను అందించాలని షోరూమ్ యజమానికి తెలిపారు. కస్టమర్లు దేవుళ్ళ లాంటివారు వారిని ఇలాంటి అసౌకర్యాలు గురి చేయొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు,బాలు నాయక్,నాయకులు భాస్కర్ రెడ్డి, కుడుముల చంద్ర కాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి,ఆంజనేయులు,శివ, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర వడ్డెర సంఘం సంక్షేమ అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య



**నర్సాపూర్ నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర సామాజిక వర్గానికి న్యాయం చేయాలని రాష్ట్ర వడ్డెర సంఘం సంక్షేమ అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వడ్డెరలను బీసీ ఏ నుంచి తొలగించి ఎస్టీ జాబితాలో కలపాలన్నారు. ప్రత్యేక వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి, జనాభా నిష్పత్తిన నిధులు సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జగన్, రాములు, మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జెరిపేటి రాజు, నాయకులు భాగయ్య, శేఖర్, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కూతురు పెళ్లికి రావాలంటూ సీఎం చంద్రబాబుకు ఆహ్వానం అందజేసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** తన కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సోమవారం శుభలేఖ ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కూడా చంద్రబాబును కలిశారు. వారు కొద్దిసేపు రాజకీయ పరిణామాల పై చర్చించారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలు మిషన్ భగీరథ నీళ్లను ఉపయోగించుకోవాలి

## ■ ఈఈ చల్మారెడ్డి






**మోమిన్ పేట్-నవభూమి:** గ్రామీణ ప్రాంత ప్రజలు మిషన్ భగీరథ నీళ్లను ఉపయోగించుకోవాలని ఈ ఈ చల్మారెడ్డి అన్నారు. మోమిన్ పెట్ మండల పరిషత్ కార్యాలయంలో ఏఈ అభిషేక్ ఆధ్వర్యంలో గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీళ్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించాలని దృక్పదముతో మిషన్ భగీరథ నీళ్లను ఏర్పాటు చేశారు 300 కిలోమీటర్ల దూరం నుంచి మన గ్రామాలకు నీళ్లు వచ్చే విధంగా చర్యలు చేపట్టి గ్రామీణ ప్రాంత ప్రజలకు నీళ్లు అందించడమే లక్ష్యంగా తీసుకొని గ్రామీణ ప్రాంత ప్రజలకు నీళ్లు అందిస్తుందని ఆయన అన్నారు ప్రతి గ్రామంలో మంచినీటి కొరత లేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు గ్రామీణ ప్రాంతంలో అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ ట్యాంకులు ఏర్పాటుచేసి గ్రామాలలో ప్రజలకు నీళ్లు అందిస్తుందని అన్నారు మన గ్రామాలలో మంటి మంచినీటి ట్యాంకులు పైపులు లైన్లో దగ్గర ఇలాంటి చెత్తాచెదారం లేకుండా చూసుకునే బాధ్యత వాటర్ మెన్లది ఉంటుందని ఆయన అన్నారు పరిశుభ్రమైన వాటర్ ను గ్రామాలలో ప్రజలకు అందించాలని సూచించారు బోరు బావుల నీళ్లు త్రాగడం వలన అందులో ఫ్లోరైడ్ ఉండడం వలన మనుషులకు కాళ్ల నొప్పులు నడుము నొప్పులు వచ్చే అవకాశం ఉందని అన్నారు ప్రతి మనిషికి వంద లీటర్ల నీళ్లు ఉపయోగించడానికి అందిస్తుందని అన్నారు గ్రామంలో జనాభాను బట్టి నీళ్లు వదిలి ఈ విధంగా సరిచేసుకోవాలని వాటర్ మెన్ లకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎంపీ ఓ యాదగిరి మిషన్ భగీరథ డిప్యూటీ ఈ ఈ గ్రీడీ సువర్చల డిప్యూటీ ఈ ఈ ఇంట్రా రత్న ప్రసాద్ ఏ ఈ అభిషేక్ ఆయా గ్రామ వాటర్ మెన్లు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీడీవో ఆఫీస్,మహిళ భవన్ కార్యాలయాలను పూర్తి చేసి వాటిని కూడా ప్రారంభించాలి

## ■ మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ్ నాయక్ డిమాండ్



**కల్వకుర్తి నవభూమి (ప్రతినిధి):** కడ్తాలతాసిల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని స్వాగతిస్తున్నాం కానీ,స్థానిక ఎన్నికలలోపే ఎంపీడీవో,మహిళా భవన్ కార్యాలయాల పనులు పూర్తి చేసి వాటిని కూడా ప్రారంభించాలి మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలోని నూతన తహసిల్దార్ కార్యాలయ ప్రారంభానికి విచ్చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని స్వాగతిస్తున్నామని మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా మినరల్ ఫండ్ నుండి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో జిల్లా పరిషత్ సభ్యులుగా దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఒక కోటి 18 లక్షల రూపాయలతో తాసిల్దార్ కార్యాలయానికి కి భూమి పూజ చేసి, తదనంతరం కార్యాలయ పనులు పూర్తి చేశారని తెలిపారు.గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పూర్తి అయిన తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని స్వాగతిస్తూనే... గత ప్రభుత్వంలో కడ్తాల్ మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ సహకారంతో 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,దానితోపాటు కడ్తాల్ మండల కేంద్రంలో మహిళా భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయాన్ని మరో కోటి రూపాయలు కేటాయించి, మహిళా భవనానికి 30 లక్షల రూపాయలు కేటాయించి, త్వరితగతిన పనులు పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో లోపే వాటిని ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు కోఆర్డినేటర్ వీరయ్య,మాజీ ఎంపిటిసి లచ్చిరా%శీ% నాయక్,మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ,డైరెక్టర్ సేవ్య నాయక్,మాజీ వార్డు సభ్యులు మహేష్,లక్ష్మణ్,కడ్తాల్ బి ఆర్ యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ మహేష్, నాయకులు నాయకులు భీక్య నాయక్,శ్రీకాంత్, జగన్,వెంకటేష్,రాజు,మహేష్,గణేష్ బాబు, శ్రీనునాయకు లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**కల్వకుర్తి నవభూమి ప్రతినిధి):-**ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన గంగాపురం ఈశ్వరయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.బిజేపి నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజేపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు,కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, మృతుని ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ,తక్షణ ఆర్థిక సహాయం రూ”5000 రూపాయలు గ్రామ బీజేపీ నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల యువ నాయకులు కొండం సురేష్,బక్క వెంకటేష్,పిట్టల నాగయ్య,ఆలకుంట దశరథం, నీరేటి అజేష్,కొప్పుల దశరథం,ధార రాములు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హోటల్లు బిర్యాని సెంటర్లలో నాసిరకం ఆహారం సరఫరా

## కలెక్టర్ సారు తనిఖీలకు ఆదేశాలు ఇవ్వండి

### గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు విన్నవించిన వినియోగదారుల సంక్షేమ మండలి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** మహబూబాద్ జిల్లాలో బిర్యానీ సెంటర్స్ హొటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, స్వీట్ షాపులను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని వినియోగదారుల సంక్షేమ మండలి సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ కు విన్నవించారు. నాసిరకంగా ఆహార పదార్థాలను వినియోగదారులు కొనుగోలు చేసి ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోతున్నారని, ఇదే విషయాన్ని అనేకసార్లు ఫుడ్ ఇన్స్పెక్టర్కు విన్నవించుకున్నప్పటికీ ఇలాంటి ఫలితం లభించలేదని, తమ విజ్ఞప్తిని పట్టించుకునే పరిస్థితిలో ఫుడ్ ఇన్స్పెక్టర్ లేడని, ఇక మాకువేరే మార్గం లేకనే తమరికి విన్నవించుకున్నామని ఆ వినతి పత్రంలో తెలిపారు, జిల్లాతో పాటు పట్టణంలో నాసిరకం వ్యాపారమే జోరుగా సాగుతున్నదని దీన్ని కట్టడి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలు చేసిన వినియోగదారులు అనారోగ్యానికి గురవుతున్నారని హాస్పటల్ పాలవుతూ వేలాది రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేస్తూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. రోడ్లపై అమ్మే తినుబండారాలకు సంబంధించి ఆయిల్ ను నాసిరకంతో ఉపయోగించి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని వారు తెలిపారు. వినియోగదారులకు మరో మార్గం లేక నాసిరకం ఆహార పదార్థాలను కొనుగోలు చేసి అనారోగ్య పాలవుతున్నారని అవినీతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే అయినందున నాసిరకంగా ఆహార పదార్థాలను తయారు చేస్తున్న షాపుల పైన తయారు చేసే వారి పైన ఆకస్మిక దాడులు చేసి వారిపై కేసులు నమోదు చేసి భవిష్యత్తులో నాసిరకం పదార్థాలు తయారు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలనికోరారు. కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన వారిలో మహబూబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, కార్యదర్శి ఎస్కే జానీ, సభ్యులు ఉన్నారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో కుంకుమ పూజ



**చొప్పదండి, అక్టోబర్ 7(నవభూమి):** చొప్పదండి మండల కేంద్రంలోని వైశ్య భవన్ వాసవి కన్యక పరమేశ్వరి మాత ఆలయంలో సోమవారం కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దాతలు పెద్ది రుత్విక, శ్రవణ్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.

# గ్రామాలలో 500కే వంట గ్యాస్ బండ్ల పంపిణీ

- పరిగి మండలంలోని బసిరెడ్డిపల్లి ,మాదారం, పేట మాదారం, పోల్కంపల్లి, గ్రామాలలో 500 కే వంట గ్యాస్ బండ్ల పంపిణీ కార్యక్రమం మహిళలకు వరం లాంటిది
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన్న గారి పరశురాం రెడ్డి





**వికారాబాద్ అక్టోబర్ 7 నవభూమి జిల్లా ప్రతినిధి-** పరిగి శాసనసభ్యులు డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి ఆదేశాను సారం మహిళలకు ఐదు వందలకే గ్యాస్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులతో కలిసి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన్న గారి పరశురాం రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల గురించి అభివృద్ధి పథకాల గురించి రైతులకు రుణమాఫీ గురించి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గ్రామాల్లోకి వెళ్లి క్లుప్తంగా వివరించి చైతన్యవంతం చేయాలని ఆయన వివరించారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతును రాజును చేయడమే ముఖ్య ఉద్దేశం. అదేవిధంగా, మహిళలను మహారాణులు చేయడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి శశిధర్ రెడ్డి, పరిగి మండలం ఎస్టీసెల్ అధ్యక్షులు తౌరియా నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరప్ప భాగన్న శ్రీనివాస్ సత్యనారాయణ శివకుమార్ అశోక్, నర్సింలు వెంకటేష్, ఆనందం సాయిరాం రాములు బాలకృష్ణయ్య, అంజిరెడ్డి ఆంజనేయులు గౌస్, వెంకట్రాం రెడ్డి, ప్రభు, బుచ్చయ్య, శ్రీరామచంద్రారెడ్డి, వివిధ గ్రామాల మహిళలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుర్గాదేవి సన్నిధిలో మహా చండీ హోమం

- అత్యధికంగా మహిళలు పాల్గొని చండీ హోమం ఘనంగా నిర్వహించారు



**కాటారం,అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో ఐదవ రోజు పూజలు ఘనంగా నిర్వహించారు.దుర్గాదేవి మాల ధరించిన స్వాములు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కలుష పూజ, నవగ్రహ పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నవరాత్రుల్లో ఐదవ రోజైన సోమవారం రోజున శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి స్కందమాత అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది. సోమవారం రోజున దుర్గామాత అమ్మవారి సన్నిధిలో మహా చండీ హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో,పాడి పంటలతో కలకాలం ఉండాలని ఈ పూజలు నిర్వహించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం రోజున మహిళలు అమ్మవారికి నవగ్రహ పూజలు, అభిషేకాలు,కుంకుమ పూజలు నిర్వహించారు.పూజల అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఆలయ పూజారి అమ్మవారు తీర్థ, ప్రసాదాలు



అందజేశారు.తేది.03/10/2024 గురువారం నుండి తేది:12/10/2024 వరకు శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేసాడు.అమ్మవారు రోజుకు ఒక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపాడు.మొదటి రోజు శ్రీ స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా,రెండవ రోజు బాల త్రిపుర సుందరి దేవిగా,మూడవ రోజు గాయిత్రి దేవిగా,నాల్గవ రోజు అన్నపూర్ణ దేవిగా, ఐదవ రోజు లలితా త్రిపుర సుందరీ దేవిగా,ఆరవ రోజు మహాలక్ష్మి అమ్మవారిగా,ఏడవ రోజు సరస్వతి దేవిగా,ఎనిమిదవ రోజు దుర్గాదేవిగా, తొమ్మిదవ రోజు మహిషాసుర మర్ధిని,పదవ రోజు శ్రీ రాజ రాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపాడు.లక్ష్మీ పూజలు,సరస్వతి పూజలు,చండీ హోమం,భజనలు అంగరంగ వైభవంగా నిర్వహించబడునని తెలిపాడు.భక్తులు కుల,మతాలకు అతీతంగా అందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలియ జేసారు.

# అత్యధిక సేల్స్ వాల్యూమ్‌ను రికార్డ్ చేసిన జెటిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

- బోర్డ్ 2:1 స్టాక్ స్ప్లిట్‌ను ఆమోదించింది

**హైదరాబాద్, 07 అక్టోబర్ (నవభూమి):** బ్లాక్ స్టీల్ పైపులు, ప్రీ-గాల్వనైజ్డ్ మరియు గాల్వనైజ్డ్ స్టీల్ పైపులు, పెద్ద వ్యాసం కలిగిన స్టీల్ ట్యూబ్‌లు మరియు పైపులు మరియు బోలు నిర్మాణాలను ఉత్పత్తి చేయడంలో ప్రత్యేకత కలిగిన డైనమిక్ స్టీల్ ట్యూబ్ తయారీ కంపెనీ జె టి ఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, వేగంగా అభివృద్ధి చెందుతోంది. నభా స్టీల్స్ అత్యధికంగా 1,03,193 ఎం.టీ అమ్మకాలను నమోదు చేసింది. జే టి ఎల్, క్యూ 2 ఎఫ్ వై25 నభా వాల్యూమ్‌లతో సహా 103,193 ఎం టి అత్యధిక త్రైమాసిక అమ్మకాలను నమోదు చేసింది. క్యూ 2 ఎఫ్ వై24 లో సాధించిన 81,686 ఎం టి తో పోలిస్తే ఇది 26.32% వృద్ధిని సూచిస్తుంది, ఇది భారీ నిర్మాణాలకు బలమైన డిమాండ్‌ను కలిగి ఉంది. హెచ్ 01ఎఫ్ వై25 అమ్మకాల పరిమాణం అపూర్వమైన 1,99, 593ఎం . టి చేరుకుంది, ఇది హెచ్1ఎఫ్ వై24 లో 1,59,028 ఎం కంటే 25.49% బలమైన వృద్ధిని ప్రతిబింబిస్తుంది. ఈ వృద్ధి మార్కెట్ వాటాను మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని విస్తరించడంలో నిరంతర వేగాన్ని హైలైట్ చేస్తుంది. ఏప్రిల్ 2024లో నభా స్టీల్స్ మరియు మెటల్స్‌ను కొనుగోలు చేసినప్పటి నుండి, కంపెనీ గణనీయమైన పురోగతిని కనబరిచింది. జూన్‌లో మొదటి దశ విజయవంతమైన వాణిజ్యీకరణ తర్వాత, ప్లాంట్ స్థిరంగా బలమైన ఫలితాలను అందిస్తోంది. క్యూ 2 ఎఫ్ వై25 లో, నభా స్టీల్స్ క్యూ 1ఎఫ్ వై25 లో 10,726 ఎం.టి నుండి 12,776 ఎం.టి అమ్మకాలను సాధించింది. ఇది హెచ్1ఎఫ్ వై25 మొత్తం అమ్మకాల పరిమాణాన్ని 23,502 ఎం.టి కి తీసుకువస్తుంది. పై వ్యాపార అప్‌డేట్‌పై వ్యాఖ్యానిస్తూ, కంపెనీ మేనేజ్‌మెంట్ ఇలా చెప్పింది: "హెచ్1ఎఫ్ వై25 కోసం మా వ్యాపార పనితీరును పంచుకోవడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ కాలంలో, మేము హెచ్1ఎఫ్ వై24లో 159,028 ఎం.టితో పోలిస్తే 25.49% యొక్క బలమైన వృద్ధి రేటును సూచిస్తూ, ఆకట్టుకునే 199,593 ఎం.టి కి చేరుకున్న మా అత్యధిక హెచ్ 1 అమ్మకాల పరిమాణాన్ని సాధించాము. మేము ఏప్రిల్ 2024లో కొనుగోలు చేసిన నభా స్టీల్స్ ఈ విజయానికి గణనీయమైన సహకారం అందించింది. మొదటి దశ యొక్క విజయవంతమైన వాణిజ్యీకరణ తరువాత, నభా స్టీల్స్ హెచ్1ఎఫ్ వై25 లో 23,502 ఎం.టి మొత్తం అమ్మకాలను సాధించింది.

# మండల కేంద్రంలో బతుకమ్మ పాట వీడియో రికార్డింగ్ షూటింగ్ ప్రారంభించిన ఎస్సై కే రాణి

**వీపనగండ్ల అక్టోబర్ 8 నవభూమి–** అక్షయ రికార్డింగ్ స్టూడియో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ పాట వీడియో రికార్డింగ్ నుమండల కేంద్రంలోని డ ఫో డీల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ పాట సెట్టింగ్ ప్రారంభానికి అక్షయ స్టూడియో అధినేత మీసాల రామన్న ఆహ్వానం మేరకు స్థానిక ఎస్సై కే. రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై కే రాణి మాట్లాడుతూ,, సాంప్రదాయానికి ప్రకృతి రమణీయతకు ప్రతీక లాంటిది బతుకమ్మ పండుగ అని ఎస్సై కే రాణి అన్నారు.ఇందులో స్త్రీలు అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రకృతిని పూజించుకునే పండుగ బతుకమ్మ అని ఎస్సై అన్నారు.ప్రకృతి పరంగా వచ్చే పూలని ప్రకృతి మనకు ఇచ్చినటువంటి పూలను కృతజ్ఞతగా పూజించడం ఎంతో ప్రత్యేకమైన పండుగ ఈ పండుగను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి ఎంతో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మ పండుగను జరుపుకోవడం జరుగుతుందని ఎస్సై రాణి అన్నారు. ఇందులో భాగంగా డాఫోడీల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సిబ్బంది నన్ను ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాముడు ఉపాధ్యాయులు మౌనిక లక్ష్మి రాజేశ్వరి శోభారాణి భాస్కర్ అన్వర్, గ్రామ పెద్దలు మహిళలు యువతి యువకులు చిన్నారులు, అక్షయ స్టూడియో బృందం తదితరులు పాల్గొన్నారు.









# సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ హెచ్1 ఎఫ్ వై25లో

## ల్యాండ్‌మార్క్ రూ.500 కోట్ల విక్రయాలు

**హైదరాబాద్, 07 అక్టోబర్ (నవభూమి):** వ్యవసాయ ఉత్పత్తి ఎఫ్ఎంసిజి రంగంలో ఐ ఎస్ ఓ 22000:2018 మరియు యు ఎస్ ఎఫ్ డి ఏ సర్టిఫైడ్ లీడర్ అయిన సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) ఒక గొప్ప విజయాన్ని ప్రకటించింది: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో అమ్మకాలు ?500 కోట్లను అధిగమించాయి. ఈ ముఖ్యమైన మైలురాయి ఎస్ఎఫ్ఎల్ యొక్క ప్రీమియం ఆఫర్‌లకు పెరుగుతున్న జనాదరణను ప్రతిబింబిస్తుంది మరియు 'నింబార్క్' బ్రాండ్ పేరుతో విక్రయించబడే దాని ఆర్గానిక్ ఉత్పత్తులకు పెరుగుతున్న గుర్తింపుకు ఎక్కువగా ఆపాదించబడింది. తత్ఫలితంగా, కంపెనీ వ్యవసాయ ఉత్పత్తి ఎఫ్ఎంసిజి రంగంలో యుఎస్ఎఫ్డిఏ సర్టిఫైడ్ లీడర్‌గా లాభాల వృద్ధిని సాధిస్తోంది, ప్రస్తుత ఆర్థిక ముఖ్యమైన మైలురాయి యొక్క మొదటి అర్ధ భాగంలో అమ్మకాలలో గొప్పగా ?500 కోట్లను ప్రకటించింది, ఇది ఎస్ఎఫ్ఎల్ యొక్క ప్రీమియం ఆఫర్‌లకు పెరుగుతున్న ప్రజాదరణను ప్రతిబింబిస్తుంది. 130 సంవత్సరాలకు పైగా విస్తరిస్తున్న వారసత్వంతో, దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్‌లకు సేవలందిస్తూ బియ్యంలో శ్రేష్ఠతకు ఎస్ఎఫ్ఎల్ ఖ్యాతి గడించింది. 130 సంవత్సరాలకు పైగా విస్తరించిన వారసత్వంతో, ఎస్ఎఫ్ఎల్ 130 సంవత్సరాలకు పైగా విస్తరించి ఉన్న ఆరోగ్యకరమైన మరియు సువాసనతో కూడిన ఉత్పత్తిలో అత్యుత్తమ ఖ్యాతిని పొందింది, ఎస్ఎఫ్ఎల్ దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్‌లకు సేవలందిస్తూ సువాసనగల బియ్యంలో అత్యుత్తమ ఖ్యాతిని పొందింది. తయారీ, వర్తకం, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్‌లో విస్తృత శ్రేణిని తయారు చేయడం, వ్యాపారం చేయడం, ప్రాసెసింగ్ చేయడం మరియు మార్కెటింగ్ చేయడంలో కంపెనీ ప్రత్యేకత కలిగి ఉంది, ప్రతి ఉత్పత్తి హిమాలయాలలోని సారవంతమైన, ఖనిజాలు అధికంగా ఉండే నేలల్లో పండించిన వరి నుండి సేంద్రియ ఎరువు మరియు చీనాబ్ నది యొక్క స్వచ్ఛమైన జలాలతో పెంపొందించబడిన 'సాత్విక్' జీవనశైలి యొక్క తత్వశాస్త్రాన్ని ప్రతిబింబిస్తుంది. "ఈ అత్యుత్తమ విజయం మా కస్టమర్‌లు మాపై ఉంచిన నమ్మకానికి మరియు వ్యాపార వ్యూహానికి నిదర్శనం" అని మిస్టర్ రోహిత్ అన్నారు. "ఈ అత్యుత్తమ విజయం మా కస్టమర్‌లు మాపై ఉంచిన నమ్మకానికి నిదర్శనం మరియు మా సుదీర్ఘ గుప్తా పట్ల మా తిరుగులేని నిబద్ధతను నొక్కి చెబుతుంది. చైర్మన్, సర్వేశ్వర్ గ్రూప్. "మేము "ఈ అత్యుత్తమ విజయం మా కస్టమర్లు మాపై ఉంచిన నమ్మకానికి నిదర్శనం మరియు మా దీర్ఘకాలిక వ్యాపార వ్యూహం పట్ల మా అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది" అని సర్వేశ్వర్ గ్రూప్ చైర్మన్ రోహిత్ గుప్తా అన్నారు. "మా సేంద్రీయ ఉత్పత్తులకు పెరుగుతున్న గుర్తింపుకు మేము కృతజ్ఞులం, ఇది మా వృద్ధికి గణనీయంగా దోహదపడింది. .

# హై-టెక్ పైప్స్ లిమిటెడ్ అత్యధిక సేల్స్ వాల్యూమ్‌లను సాధించింది

■ **హెచ్1ఎఫ్ వై25 వాల్యూమ్ 32% పెరిగింది**

**హైదరాబాద్, 07 అక్టోబర్(నవభూమి):** భారతదేశంలో ప్రముఖ స్టీల్ ట్యూబ్‌లు మరియు పైపుల తయారీ కంపెనీ అయిన హై-టెక్ పైప్స్ లిమిటెడ్, సెప్టెంబర్ 30, 2024తో ముగిసే 2025 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం మరియు మొదటి అర్ధ భాగంలో ఆకట్టుకునే అమ్మకాల ఫలితాలను ప్రకటించడం ఆనందంగా ఉంది. హెచ్1ఎఫ్ వై25 కోసం 123,027 ఎం.టి అమ్మకాలను నివేదించింది, ఇది సంవత్సరానికి 22.50% (వై వో వై) వృద్ధిని సూచిస్తుంది. ఎఫ్ వై 25 మొదటి అర్ధభాగంలో, అమ్మకాల వాల్యూమ్‌లు 245,182 ఎం.టి చేరుకున్నాయి, ఇది 32.55% వై వై వై పెరుగుదలను ప్రతిబింబిస్తుంది.మౌలిక సదుపాయాలు, నీటి రవాణా మరియు సౌరశక్తితో సహా కీలక రంగాలలో డిమాండ్ పెరగడం ద్వారా ఈ వృద్ధి ప్రధానంగా నడపబడుతుంది. వర్షాకాలం ఎదురయ్యే సవాళ్లు ఉన్నప్పటికీ, కీలకమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లలో ప్రభుత్వ వ్యయం పెరగడం మరియు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులలో ప్రైవేట్ పెట్టుబడి కారణంగా వచ్చే అవకాశాలను హై-టెక్ విజయవంతంగా ఉపయోగించుకుంది. ఈ సందర్భంగా హైటెక్ పైప్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ అజయ్ కుమార్ బన్సాల్ ఇలా వ్యాఖ్యానించారు: "ఈ గణనీయమైన వృద్ధి గణాంకాలను నివేదించడం మాకు గర్వకారణం, ఇది మా బలమైన మార్కెట్ స్థితిని మరియు మా వినియోగదారుల అవసరాలను కీలకంగా తీర్చగల మా సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది. మా వ్యూహాత్మక కార్యక్రమాలతో పాటుగా మౌలిక సదుపాయాలు, నీటి రవాణా మరియు పునరుత్పాదక శక్తిలో ఉక్కు పైపుల కోసం ఉన్న బలమైన డిమాండ్, ఈ గణాంకాలను సాధించడానికి మాకు సహాయపడింది, ముందుకు సాగుతున్నప్పుడు, ముఖ్యంగా పండుగల సీజన్‌లో మేము ఆశాజనకంగా ఉన్నాము. ఈ సమయంలో కొనసాగుతున్న పునరుత్పాదక ఇంధనం మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో పాటు, నాణ్యత, స్థిరత్వం మరియు కార్యాచరణ సామర్థ్యంపై మా నిబద్ధత అస్థిరంగా ఉంటుంది మార్కెట్‌లో పోటీతత్వం ఉంది." ఇటీవల, ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఎస్ వి స బ్యాంక్‌కు సంబంధించి ఇప్పటికే ఉన్న ఎక్స్‌పోజర్ కోసం కంపెనీకి దీర్ఘకాలిక బ్యాంక్ సౌకర్యాల కోసం "ఇండ్ ఏ" క్రెడిట్ రేటింగ్ మరియు స్వల్పకాలిక బ్యాంక్ సౌకర్యాల కోసం ఇండ్ ఏ1 కేటాయించబడింది. లిమిట్

# పుట్టినరోజున స్టడీ మెటీరియల్,ఆట వస్తువుల పంపిణీ

■ **కుమారుని పుట్టిన రోజున పుట్టిన ఊరి కోసం మహత్కార్యం**



**కాటారం,అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** కాటారం సబ్ డివిజన్ పరిధిలో స్వయంకృషి సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మల్హర్ మండల్ రుద్రారం గ్రామ వాస్తవ్యులు మందోట సాయి శిరీష – తిరుపతి పటేల్ ప్రథమ పుత్రుడు సుహాన్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ కాటారం ఆధ్వర్యంలో రుద్రారం గ్రామ



పంచాయతీ పరిధి లోని రెండు అంగన్వాడి కేంద్రాలలో కుర్చీలు, పలకలు, స్వీట్లు, ఆట వస్తువులు,పండ్లు,బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భముగా స్వయంకృషి సేవా సంస్థ ఫౌండర్ కొట్టే సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తమ తమ బర్తే మరియు ఇతరేతర శుభకార్యాలకు వృధాగా డబ్బులు ఖర్చు పెట్టకుండా మీ మీ పరిసరాలలో వున్నా వృద్ధులకు , పేద విద్యార్థులకు మరియు నిరాశ్రయులకు మీ వంతుగా తోచిన సహాయం చేయగలరు అని తెలియజేసారు ఈ కార్య క్రమములో గ్రామా పెద్దలు మరియు స్వయంకృషి సభ్యులు పాల్గొనటం జరిగింది

## మంత్రి జూపల్లి సహకారంతో లబ్దిదారులకు చెక్కుల అందజేత

### పర్యటకశాఖ అధికారి కల్వరాల నరసింహ



**వీపనగండ్ల అక్టోబర్ 8 నవభూమి–** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి సహాయనిది నుంచి మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా లబ్ధిదారులకు పంపిణీ చేసిన పర్యాటక శాఖ అధికారి కల్వరుల నరసింహ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు సీఎం సహాయ నిధి వంటి చెక్కులు పేద ప్రజలకు వరం లాంటిదని ఆయన అన్నారు. అలాగే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తడకల శిరీష భర్త కురుమయ్య,పోచమోని సాయిరాం తండ్రి బొజ్జన్న రేగు అంజనమ్మ భర్త స్వామి,ఈ సందర్భంగా చెక్కులు మంజూరు చేయించిన సీఎం రేవంత్ రెడ్డి కి మరియు మంత్రి జూపల్లి కృష్ణారావుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉషన్,భాస్కర్, రాఘవేంద్ర, దయాకర్, కురుమయ్య, గ్రామ పెద్దలు పార్టీ నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు కొండ సురేఖ, సీతక్కలకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే రోహిత్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి నవభూమి–** మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన ఇంటి బతుకమ్మ సంబరాలు కు మెదక్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర అటవీశాఖ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సితక్క కు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పి మహేందర్ పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు.

## ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, నవభూమి :–** ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.సోమవారం జన్నారం మండలంలోని కామన్ పల్లి, పొన్కల్, తపాల్–పూర్, చింతగూడా, గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా ప్రైమరి హెల్త్ సెంటర్లు, సిసి రోడ్లు, డ్రైనేజ్, పనులకు శంకుస్థాపన చేశారు.అదే విధంగా మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఎఫ్బిఓ,ఎఫ్ఎస్ఓ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. త్వరలో అటవి శాఖమంత్రి కొండా సురేఖ,జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క జిల్లాలో పర్యటిస్తారని అన్నారు.కవ్వాల్ టైగర్ జోన్ లోని జంతువులు,చెట్లను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

■ ఎమ్మెల్యే సునీతా రెడ్డి







**నర్సాపూర్ నవభూమి :** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కౌల్చారం మండలంలోని పోతంశెట్టి పల్లి, వెంకటాపూర్ గ్రామాలతో దుర్గామాత మండపాలలో దుర్గ మాతను దర్శించుకొని, మండల కేంద్రం కౌల్చారంలో వీరభద్ర, శివాలయం దేవాలయల వద్ద ఏర్పాటు చేసిన దుర్గా భవాని మాతకు ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయ కొట్టి అన్న దాన వితరణ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలన్నారు పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు సునీత లక్ష్మారెడ్డి తెలిపారు.అనంతరం కౌల్చారం గ్రామ పొలిమేరలోని కోతుల చెరువు కట్టపై ఇరువైపులా ఏర్పాటు చెసిన నూతన విద్యుత్ దీపాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌల్చారం, కౌడిపల్లి మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, సారా రామాగౌడ్, సత్యం గౌడ్, సీడీసీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మేఘమాల సంతోష్,డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి ,యువత అధ్యక్షులు సంతోష్ రావు, రాజగౌడ్, సంఘమేశ్వర్, నాగేందర్, రాజిరెడ్డి, ముత్యం ప్రవీణ్,దుర్గాప్రసాద్ గౌడ్,వేమారెడ్డి,ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ సాయిని సిద్దిరాములు, సాయిబాబాగౌడ్, ఎండుగుల కృష్ణ, రంగారెడ్డి, ప్రవీణ్, కొమ్ముల యాదగౌడ్,సాయినిరాజేష్,దుర్గేష్,మనోహర్ఆనంద్,చిన్నరాములు,భాస్కర్,కిష్టయ్య, పాంద్ర వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ,
- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- మైనంపల్లి సోషల్ సర్వీస్ మన ఇంటి బతుకమ్మ సంబరాలు గ్రాండ్ సక్సెస్
- సంబరాలకు పోటెత్తిన మహిళలు
- అలరించిన గాయనిలు మంగ్లీ,ఇంద్రవతి ఆటపాటలు







**మెదక్ ప్రతినిధి నవభూమి:** ప్రపంచంలో పువ్వులను పూజించే సంస్కృతి ఒక్క తెలంగాణ రాష్టానికే ప్రతీక అని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సితక్క,రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ లు అన్నారు. సోమవారం మెదక్ ప్రభుత్వ బాలుర కళాశాల ప్రాంగణంలో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన ఇంటి బతుకమ్మ సంబరాలకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సితక్క,రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ లు మహిళ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత గుప్తా లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరంమంత్రులు మహిళలు యువతు లుతో పూల తో పేర్చిన బతుకమ్మలతో వచ్చి ఆనందంగా బతుకమ్మ ఆడారు. మెదక్ జిల్లాలో బతుకమ్మ, ఉత్సవాలు పండుగవాతావరణంలో నిర్వహించడానికి స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తీసుకున్న చొరవ అభినందనీయం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖ,పంచాయితీ రాజ్ శాఖ,రూరల్ డెవలప్మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అభినందించారు. . మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు స్థానిక శాసనసభ్యులు మైనపల్లి రోహిత్ రావు, ఆర్డీవో రమాదేవి మరియు ఇతర ప్రజాప్రతినిధులు తో కలిసి బతుకమ్మ ఉత్సవాలుఘనంగా నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో మహిళలు ఆటపాటలతో క్రీడా ప్రాంగణం పండుగ వాతావరణం సంతరించుకుంది. స్వయంగా మంత్రివర్యులు బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి ఆటపాటల్లో పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని .తెలంగాణ ఉద్యమాన్ని సంఘటిత శక్తిగా మార్చడంలో బతుకమ్మ వేడుకలు ప్రత్యేక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.ప్రకృతితో మమేకం అయ్యే పండుగ బతుకమ్మ అని కొనియాడారు .అనంతరం మహిళలకు పట్టు చీరలను ప.పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి వాణి హన్మంత రావు, ఎమ్మెల్యే సతీమణి శివాని, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ తో పాటు మహిళ కౌన్సిలర్ లు నాయకులు జీవన్ రావు,రాగి అశోక్,బొజ్జ పవన్,ఆంజనేయులు గౌడ్,తో పాటు ఉన్నారు.